క్లుప్తంగా

శ్రీకూర్మం జంక్షన్‌లో ఏటీఎం ఏర్పాటుకు వినతి

గార: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకూర్మం దేవస్థానానికి వెళ్లే ప్రధాన మార్గంతో పాటు సమీపంలోని 13 గ్రామాలకు కూడలిగా ఉన్న శ్రీకూర్మం జంక్షన్‌లో ఏదైనా జాతీయ బ్యాంకులకు చెందిన ఏటీఎం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో కూడా పలుమార్లు స్థానికులు, వ్యాపారులు, రైస్‌మిల్లర్లు కూడా ఈ కూడలిలో ఏటీఎంను ఏర్పాటు చేయాలని పలుమార్లు బ్యాంకుల అధికారులకు విన్నవించారు. గార మండలంలోనే ప్రధానమైన కూడలిగా పేరొందిన ఈప్రాంతంలో బ్యాంకు సేవలను అందించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న డీపీఓ గోపి

జి.సిగడాం: వర్షకాలం కావడంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం డివిజనల్ పంచాయతీ అధికారి ఆర్.గోపి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అంటు రోగాలు ప్రబలకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పన్నులు వసూలు చేయాలన్నారు. ఎంపీడీఓ నిశ్చల, ఈఓపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు భూపతి సురేష్‌కుమార్, అక్కలనాయుడు, బాలి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

రేపటిలోగా ఓటర్ల సర్వే పూర్తి



బీఎల్‌వోలకు సూచనలు చేస్తున్న డీటీ ప్రసాదరావు

గార: ఓటర్ల సర్వే ప్రక్రియను ఈ నెల 17వ తేదీలోగా పూర్తి చేయాలని డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ జీవీవీ ప్రసాదరావు అన్నారు. వాడాడ, రామచంద్రాపురం, గొంటి పంచాయతీల్లో జరుగుతున్న ఓటరు సర్వేపై బుధవారం సచివాలయాల్లో పరిశీలన చేశారు. వాడాడలో నత్తనడకన ఇంటింటా సర్వేపై ఆయన షోకాజ్ నోటీస్‌లు జారీ చేస్తున్నామన్నారు. శతశాతం సర్వేతో పాటు ఫారం 7, 8లు కచ్చితంగా డాక్యుమెంట్లు ఉంచుకోవాలన్నారు. ప్రతీ డాక్యుమెంట్ ఆన్‌లైన్ చేయాలని, ప్రతి ఇంటిని సందర్శించినపుడే కచ్చితత్వం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' పేదలకు వరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు, సిబ్బంది

లావేరు: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పోతయ్యవలస సర్పంచ్ కొంపెల్ల అప్పన్న అన్నారు. మండలంలోని పోతయ్యవలసలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామానికి వచ్చి వైద్య తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ మౌనిక, హెల్త్ అసిస్టెంట్ పి.రాంబాబు, ఏఎన్ఎం సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ స్వర్ణలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఏఆర్‌ఓ మురళీకృష్ణ

జి.సిగడాం: గ్రామ స్థాయిలో నియమించిన బూత్ లెవల్ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎచ్చెర్ల నియోజకవర్గం అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి మురళీకృష్ణ, మండల అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 21వ తేదీలోగా ఇంటింటా ఓటర్లు సర్వే శతశాతం పూర్తిచేయాలన్నారు. ఓటర్ల నుంచి అభ్యంతరాలు ఉంటే వాటిని పరిష్కరించాన్నారు. జిల్లా, రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు బీఎల్‌ఓలు విధులు నిర్వహించాలన్నారు. సూపర్‌వైజర్లు నిర్మల, రామచంద్రరరావు, ఉషారాణి, సాయి, బీఎల్‌ఓలు భూపతి నర్సింగరావు, పతివాడ భవాని పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం

- వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలి
- మనమంతా సీఎం జగన్ సైనికులం
- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



జి.సిగడాం: బీమా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: వైఎస్సార్‌సీపీ విజయానికి మనమంతా సైనికుల్లా పనిచేయాలని, మరోసారి పార్టీ జెండా ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాయలం పరిధిలో నియమించిన కన్వీనర్లకు పార్టీ ఉచిత బీమా సౌకర్యం ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. 98 శాతం హామీలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, పార్టీ మండల అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, జెసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటి సాయి, వైస్ ఎంపిపి తోలేటి వెంకటరావు, వైఎస్సార్ సిపి నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

లావేరు: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం మండలంలోని 23 సచివాలయాల కన్వీనర్లతో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న సురక్ష కార్యక్రమాలను విజయవంతం చేయడంతో సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు కీలకపాత్ర పోషించారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. పేదలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంచి చేస్తుంటే చంద్రబాబు, టీడీపీ నాయకులు ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, రణస్థలం ఎప్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



లావేరు: సమావేశంలో పాల్గొన్న సచివాలయాల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు

18 నుంచి జేసీఎస్ నమోదు శిబిరాలు

రణస్థలం: గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీమా అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని పైడిభీమవరంలోని ఓ పంక్షన్ హాల్‌లో రణస్థలం మండలంలోని 28 గ్రామ సచివాలయ కన్వీనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 18 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు జేసీఎస్ నమోదు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం, పార్టీ నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకట రెడ్డి, మైలపల్లి కామరాజు, గొర్లె అప్పలనర్సునాయుడు, పిల్ల ఆనందరావుపాత్రుడు, మహంతి చినరామినాయుడు, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రణస్థలం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

• పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో కళాశాల అధినేత జి.వి.స్వామినాయుడు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధి మునసబుపేటలోని గురజాడ గాయత్రి కళాశాలలో 1993–1996 విద్యా సంవత్సరంలో ఎంసీఏ చదువుకున్న విద్యార్థులంతా బుధవారం ఒకేచోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజులను నెమరు వేసుకున్నారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా తదితర ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ రంగ సంస్థల్లో స్థిరపడిన వారిని కళాశాల అధ్యాపక బృందం అభినందించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు, ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు హాజరయ్యారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

రణస్థలం: రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని రీజనల్ తిమెటిక్ వ్యవసాయ అధికారి ప్రకాష్‌రావు, టెక్నికల్ అధికారి హేమ సుందరరావు తెలిపారు. మండలంలోని కోష్ట పంచాయతీలో గల పల్లిపేటలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 20మంది రైతులు 22 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగుచేసిన గట్లపై కంది, బంతి, కూరగాయలు, పక్షి స్థావరాలు, పసుపు, తెలుపు పల్లాలు, లింగాకర్షణ బుట్టలు, సాధారణ వరిలో కాలిబాటలు పరిశీలించారు. రైతుల సమక్షంలో అజోల్లా వేయించారు. అజోల్లా మదర్ ఫీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కంబవు కృష్ణ, యూనిట్ ఇన్‌చార్జి కొయ్యల రాంబాబు, ప్రకృతి వ్యవసాయ గ్రామ కార్యకర్తలు అలుగుబిల్లి ప్రమీల, పెంటిమాని సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



అజోల్లా మదర్ ఫీట్‌ను ఏర్పాటు చేస్తున్న అధికారులు, రైతులు

ఉత్తమ ఉద్యోగికి సత్కారం

శ్రీకాకుళం రూరల్: కష్టపడే వ్యక్తిత్వం సోమేశ్వరరావుకే సొంతమని జిల్లా వైద్యశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు వచ్చిన సందర్భంగా జిల్లా వైద్యశాఖ ఉద్యోగులంతా స్థానిక కార్యాలయంలో సోమేశ్వరరావును బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏదైనా డ్రాఫ్టింగ్ అప్పగించినా అవలీలగా చేస్తారన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్ని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీటీసీవో జి.అనురాధ, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ పి.ప్రకాశరావు, డీఐవో ఆర్.వి.ఎస్.కుమార్, ఆర్.బి.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ సిపి శ్రీదేవి, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ జ్యోతిలక్ష్మి, కార్యాలయ సూపరింటెండెంట్ భాస్కర్‌కుమార్, సీసీ నారాయణ పాల్గొన్నారు.



సోమేశ్వరరావుకు సన్మానిస్తున్న దృశ్యం

శరవేగంగా ఓటర్ల సర్వే



రణస్థలం: మాట్లాడుతున్న ఎస్‌డీసీ మురళీకృష్ణ

రణస్థలం: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఆమోదంతో ఇంటింటా ఓటర్ల నమోదు సర్వే శరవేగంగా జరుగుతుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల తొలగింపు, సవరణ, చేర్పుల జాబితాను పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందని, ఇంకా ఏమైనా అక్షేపణలు ఉంటే తెలియజేయాలన్నారు. పార్టీల ప్రతినిధుల సహకారంతో ఇంటింటా ఓటర్ సర్వే పక్కగా జరుగుతుందన్నారు. ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు ఒకే బూత్‌లో వచ్చేలా యాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు. వివిధ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచనలు నమోదు చేసుకున్నారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలుంటే వచ్చే సమావేశంలో సరిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రణస్థలం, లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల తహసీల్దార్లు సనపల కిరణ్ కుమార్, దిలీప్ చక్రవర్తి, పప్పల వేణుగోపాల్, టి.సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ జి.కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.



లావేరు: సుభద్రాపురంలో ఓటర్ల సర్వే చేస్తున్న బీఎల్‌ఓ

ఇంటింటా ఓటర్ల సర్వే

లావేరు: మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటా ఓటర్ల సర్వే కార్యక్రమం చురుగ్గా జరుగుతోంది. సుభద్రాపురంలో ఓటర్ల సర్వేను బీఎల్‌ఓ బుధవారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి 18 ఏళ్లు నిండిన వారి వద్ద ఓటు హక్కు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఓటర్లు జాబితాలో ఉన్న వారికి మార్పులు, చేర్పులు అవసరమైతే సరి చేశారు. పోలింగ్ స్టేషన్ల మార్పులు, పేర్లు తప్పుగా నమోదైతే సరిచేయడం, ఓటర్లుగా ఉన్నవారు చనిపోతే డిలీట్ చేశారు.

గార ఎస్సైకు సీఐగా పదోన్నతి



కామేశ్వరరావు

గార: గార ఎస్సైగా పని చేస్తున్న ఎస్.కామేశ్వరరావుకు సీఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రెండు నెలల కిందట పాతపట్నం నుంచి బదిలీపై వచ్చిన కామేశ్వరరావు పలు కీలక కేసులను సునాయాసంగా పరిష్కరించారు. పోర్టు, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్న కేసులతో పాటు ఏడు గంటల్లోనే బంగారం దొంగిలించిన కేసులను సైతం పరిష్కరించారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని ధర్మశాస్తా దేవాలయంలో అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారికి బుధవారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చనల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎల్.నందికేశ్వరరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ అవకాశాలు



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థుల్లో నైపుణ్యం ఉంటేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ బెండి రఘుకార్తీక్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సి.వి.రమణమూర్తి నాయుడు అన్నారు. విద్యార్థులకు ప్రస్తుత పారిశ్రామిక అవసరాలను అనుగుణంగా నైపుణ్య శిక్షణ కోసం బెంగుళూరుకు చెందిన ఎక్సెల్ ఆర్ సొల్యూషన్స్ సంస్థతో బుధవారం ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలు, మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

పలాస: బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సామాజిక కార్యకర్త కిక్కర ఢిల్లీరావు నగదు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వీర్రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన తన తండ్రి కామేశు జ్ఞాపకార్థం విద్యార్థినులు మద్దిల యోగేశ్వరి, నెయ్యిల స్వర్ణ, అంపోలు వాగ్దేవిలకు నగదు బహుమతులను అందజేశారు. అలాగే గణిత ఉపాధ్యాయుడు బుద్ద వెంకటరమణ జ్ఞాపకార్థం తెప్పల చరిష్మా, బత్తిన గేయ, రాపాక తేజస్వినిలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్రీడల ఉపాధ్యాయుడు రాంజీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సార జోగారావు, సర్పంచి తామాడ మదన్, ఎంపీటీసీ సభ్యుడు మద్దిల పాపారావు, తామాడ త్రిలోచనరావు, మద్దిల రామారావు, పోతనపల్లి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి

కంచిలి: నాణ్యతతో కూడిన భవన నిర్మాణ పనుల్ని కాంట్రాక్టరు చేపట్టాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు సూచించారు. మకరాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గుడియా వీధిలో సుమారు రూ. మూడు లక్షల అంచనా వ్యయంతో ఎంపీపీ జనరల్ ఫండ్‌తో నిర్మిస్తున్న సామాజిక మండపం నిర్మాణ పనుల్ని బుధవారం పరిశీలించారు. ఇక్కడ చేపడుతున్న పనులు సంతృప్తికరంగా ఉన్నాయని కితాబిచ్చారు. త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తిచేయాలన్నారు. ఆయనతోపాటు ఎలుసూరి అప్పారావు, సచివాలయ కన్వీనర్ శమళ్ల రాంబాబు, వజ్జ వేణు, గుడియా కిరణ్, పిఆర్ టెక్నికల్ అసిస్టెంట్ చరణ్ పాల్గొన్నారు.



పనుల్ని పరిశీలిస్తున్న మృత్యుంజయరావు

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

టెక్కలి: టెక్కలి పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పలువురు నిరుపేదలకు బుధవారం నిత్యావసర సరుకులు అందజేశారు. మార్నింగ్ వాకింగ్ ఫర్ పూర్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా ఏడు కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం, 20 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎటువంటి ఆసరా లేక ఇబ్బందులు పడుతున్న వారి సమాచారం తెలియజేస్తే ఆయా కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్, సభ్యులు పి.రమేష్, జగదీష్ పారిడా, డి.పూర్ణాచారి, మున్నా, వీరభద్రం, ఢిల్లేశ్వరరావు, ఎం.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న యువజన సంఘం సభ్యులు

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

టెక్కలి: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న ట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలి పారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కళాశాలకు చెందిన 162 మంది బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సీఎంఎస్ ఎక్సలెన్స్ సెంటర్‌లో 'బిల్డింగ్ డ్రాఫ్టింగ్ యూజింగ్ ఆటో కాడ్' అనే అంశంపై ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. ఇటువంటి శిక్షణ తరగతులు ద్వారా సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు అదనపు నైపుణ్యాన్ని సాధించగలరన్నారు.


ఇష్టంతో చదవాలి



మాట్లాడుతున్న భూపతిరావు

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు ఇష్టంతో చదవాలని మానసిక విషయ నిపుణుడు బొడ్డేపల్లి భూపతిరావు అన్నారు. ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 21వ శతాబ్దం నైపుణ్యాలు అన్న అంశంపై బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నారు. క్రమ శిక్షణ, ప్రతి విషయం తెలుసుకోవటం వల్ల విషయ పరిజ్ఞానం సాధ్యమన్నారు. కంఠస్థ పద్ధతి కంటే అవగాహన పద్ధతి మంచిదన్నారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు పాఠశాల స్థాయి నుంచే దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీవో శాంతి

శ్రీకాకుళం రూరల్: కొత్త ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డీవో బొడ్డేపల్లి శాంతి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆరోగ్యకరమైన ఓటర్ జాబితా తయారు చేసేందుకు ఇంటింటా చేసిన సర్వేలో నమోదైన వివరాలు, తొలగించిన ఓట్లను రాజకీయ పార్టీలకు ఆమె వివరించారు. సమావేశంలో తహసీల్దార్ వెంకట్రావు, ఎలక్షన్ డీటీ హేమసుందర్, రాజకీయ పార్టీ ప్రతినిధులు రావాడ పురుషోత్తం, మాధవరావు, రావాడ సురేష్ ఉన్నారు.

నేడు మండల సమావేశం

రణస్థలం: మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పిన్నింటి రజినీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.